కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసగిస్తున్నాయి

కాచిగూడ, మే 30: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను మోసగిస్తున్నాయని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ ఆరోపించారు. కుల గణనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బీసీ సంఘాల ఐక్యవేదిక అంబర్‌పేట అసెంబ్లీ అధ్యక్షుడు పి.వెంకట్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాజేందర్ పటేల్ గౌడ్ హాజరై మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం బీసీలందరూ ఏకతాటిపై ఉంటూ, ఐక్యంగా పోరాడినప్పుడే మనుగడ సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి భీమగౌని కృష్ణగౌడ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గోవధ, వాటి రవాణా నిషేధం

వై. హరిశ్‌కుమార్, ఏసీపీ

అంబర్‌పేట, మే 30 : బక్రీద్‌ను పురస్కరించుకొని గోవులను, ఒంటెలను వధించడం, వాటిని రవాణా చేయడం నిషేధమని కాచిగూడ ఏసీపీ వై. హరీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. రాబోవు బక్రీద్‌ను పురస్కరించుకొని అంబర్‌పేట, కాచిగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి విధివిధానాలను తెలియజేశామని పేర్కొన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చెప్పారు. గోవులను తరలించకుండా విశాల్ వద్ద, గోల్నాక కొత్త బ్రిడ్జి వద్ద చెక్ పోస్టులు పెట్టామని తెలిపారు. అలాగే ప్రతి చెక్‌పోస్టు వద్ద వెటర్నరీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, వారు ఆవుల రవాణాను తనిఖీ చేస్తారని వెల్లడించారు. ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం నిషేధమని తెలిపారు. ఏదైనా ఒక పోస్టు వాట్సాప్‌లో వస్తే దాన్ని ఫార్వర్డ్ చేసే ముందు ఒకసారి ఆలోచించాలని సూచించారు. పోలీసుల పెట్రోలింగ్ కూడా పెంచామని అన్నారు. ఎక్కడైనా ఎలాంటి అనుకోని ఘటనలు జరిగిన వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని లేదా 100కు గానీ, బక్రీద్ కంట్రోల్ రూమ్ నం. 8712661155కు సమాచారం ఇవ్వాలని కోరారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

అంబర్ పేట, మే 30: డివిజన్లలో నెలకొన్న పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అంబర్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా వీధిదీపాల సమస్యను, పారిశుధ్య, సీబీడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని చెప్పారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్లతో అధికారులు సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ రవికిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి హాజరయ్యారు. అంబర్‌పేట సర్కిల్ కార్పొరేటర్లు మహాలక్ష్మి రామన్‌గౌడ్, కన్నె ఉమాయాదవ్, వై. అమృత, దూసరి లావణ్యగౌడ్, బి. పద్మారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు జోనల్ కమిషనర్ చెప్పారు. పారిశుధ్య సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. రాబోవు వర్షాకాలాన్ని పురస్కరించుకొని అందరూ అప్రమంతంగా ఉండాలని చెప్పారు. వీధి దీపాల మరమత్తులను సక్రమంగా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీ మారుతి దివాకర్, ఎస్ఈ ఆశాలత, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల వేగం పెంచాలి..

గోల్నాక : జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ రవి కిరణ్ శుక్రవారం కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ డివిజన్ లోని పలు సమస్యలను లేవనెత్తారు. సీసీ రోడ్ల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్యం తదితర సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోవడంతో పాటు డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనుల వేగం పెంచాలని ఆమె కోరారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

నియామక పత్రాలు అందజేసిన టీఎన్జీవో.. జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, బాలరాజ్

అబిడ్స్, మే 30: ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ నిరంతరం కృషి చేస్తుందని శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కోశాధికారి జే బాలరాజు లు అన్నారు. గురువారం నీలోఫర్ హాస్పిటల్ పారామెడికల్ యూనిట్ ఎన్నికలను ఎన్నికల అధికారి ఖలీద్ అహ్మ ద్, సహాయ ఎన్నికల అధికారి ఏవీ శ్రీధర్ నాయుడు లు నిర్వహించారు. ఎన్నికలలో నిలోఫర్ హాస్పిటల్ పారామెడికల్ యూనిట్ అధ్యక్షుడిగా జే ఆల్బర్ట్ బెన్ని, ఉపాధ్యక్షుడిగా వై నాగరాజు, కార్యదర్శిగా సీహెచ్ రామకృష్ణ, సం యుక్త కార్యదర్శిగా కే వెంకటమ్మ, కోశాధికారిగా వి. సత్య, కార్యవర్గ సభ్యులుగా రిజ్వాన్ అలీ, జి. సుధీర్ లు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు వివరించారు. అనంతరం నాంపల్లిలోని జిల్లా శాఖ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నికైన యూనిట్ కార్యవర్గానికి జిల్లా శాఖ కార్యదర్శి కురాడి శ్రీనివాస్, కోశాధికారి బాలరాజులు నియామక పత్రాలు అందించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో హైదరాబాద్ జిల్లా శాఖ నిరంతరం ముందుంటుందని అన్నారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు ఈ కిరణ్ రెడ్డి, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ మాజీ కార్యదర్శి ప్రభాకర్, పీఆర్ఓ వహీద్ తదితరులు పాల్గొన్నారు

కళా నిలయం నృత్య సంస్థ వార్షికోత్సవం

నృత్య పోటీలలో బహుమతులు గెలుపొందిన చిన్నారులతో వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మే 30 : జాతీయ స్థాయి నృత్య పోటీలలో ప్రముఖ నృత్య గురువు అక్కుల శ్రీనివాస్ శిష్య బృందం అద్భుతమైన ప్రదర్శనలతో బహుమతులను సాధించారు. కళా నిలయం సాంస్కృతిక, నృత్య సంస్థ 40వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి నృత్య పోటీలు ఆద్యంతం నయనానందకరంగా సాగాయి. నృసింహ కూచిపూడి నాట్య భారతి మణికొండ బృందం ప్రదర్శన మహిషాసుర మర్ధిని నృత్య నాటిక, నృత్యాది అనే జంట నాట్యానికి ప్రథమ బహుమతులు, బ్రహ్మాంజలి అనే నృత్యాంశానికి రెండవ బహుమతి, ప్రహ్లాద పట్టాభిషేకానికి మూడవ బహుమతి, 10 జ్యూరీ అవార్డులు అందుకున్నారు. కళా భారతి ప్రాంగణంలో జరిగిన విజయోత్సవాలకు మణికొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ వార్డు మెంబర్ సాయి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కిరణ్, దిలీప్, రామకృష్ణ తదితరులు పాల్గొని ఔత్సాహిక కళాకారులను ఘనంగా సత్కరించారు.

ఘనంగా అహల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలు

గోల్నాకలో అహల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాల్లో నాయకులు

గోల్నాక, మే 30 : మహారాణి పుణ్యశ్లోక రాజమాత అహల్యాబాయి హోల్కర్ త్రిశత జయంతి ఉత్సవాలు గోల్నాకలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉత్సవ కమిటీ కన్వీనర్ మూల రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శంకర్ నగర్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలతో పాటు మహా హారతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎస్. శ్రీధర్‌గౌడ్, ఏడెల్లి అజయ్‌కుమార్, సామ్రాజ్, కేసరి నర్సింగరావు యాదవ్, సావిత్రి, రాజేశ్, ఈశ్వరరావు, అర్చన, రవీందర్, ఆర్కే రామచందర్, జ్యోతి, శోభ, స్వప్న, కవిత, నాగిని, రేణుక, ఉమారాణి, కృష్ణం రాజు, జంగయ్య, బద్రి, రాజిరెడ్డి, రాము, గోపాల్, కేశవ్, వంశీకృష్ణ, బస్వరాజ్, అరుణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ ఎస్.అరబిందర్‌సింగ్‌ను సన్మానిస్తున్న పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, దాసోజు వాసుకి శ్రీనివాస్

జీవన విధానమే నాట్యం

రవీంద్రభారతి, మే 30 : నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ 35వ నాట్య శిక్షణ శిబిరం ముగింపు సమావేశం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా పూర్వ బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డిజిటల్ కంట్రోల్స్ అండ్ సొల్యూషన్స్ ప్రవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్. అరబిందర్‌సింగ్, సంస్థ నిర్వాహకులు దాసోజు వాసుకి శ్రీనివాస్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ కాళావతి లక్ష్మీబాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైశ్య అచీవర్స్ అవార్డ్స్ ప్రదానం

వైశ్య అచీవర్స్ అవార్డు ప్రదాన ఉత్సవంలో వైశ్య చైర్మన్ మడిపడిగే రాజు, ప్రతినిధులు

కాచిగూడ, మే 30: వైశ్య అచీవర్స్ అవార్డుల ప్రదానోత్సవాలు అన్వయ కన్వెన్షన్‌లో వైశ్య అచీవర్స్ అవార్డ్స్ చైర్మన్ మడిపడిగె రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, బండారు సుబ్బారావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, పద్మశ్రీ బ్రహ్మానందం, సినీ నటి ఐశ్వర్య రాజేశ్, విశిష్ట ఆనంద్, వెంకట్, కులకర్ణి, మణిదీప్ తదితరులు పాల్గొని వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన 18 మంది వైశ్య ప్రముఖులను వైశ్య అచీవర్స్ అవార్డ్స్ తో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.నరేశ్, నీలిమ, జి.కల్యాణి, పి.శివకుమార్, సతీశ్, సంతోష్, రవి, జగన్, ఆనంద్, సునీల్ పాల్గొన్నారు.

రేపు మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు తదితరులు

కాచిగూడ, మే 30: జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు రానున్న స్థానిక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మున్నూరు కాపులకు అధిక శాతం టికెట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం, ఆత్మీయ సమ్మేళనం జూన్ 1వ తేదీ ఉదయం 11 గంటలకు మున్నూరుకాపు భవన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణలోని మున్నూరు కాపులు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండు నరేందర్, చేపూరి వెంకటేశ్వరరావు, ఏ. శ్యాంకుమార్, హరీశ్, తోట శంకర్, ఆకుల రాకేష్, న్యాయవాది అన్న పూర్ణ, బండారు జ్యోతి, అజయ్ కుమార్, గుండు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

జయలక్ష్మి

మెహిదీపట్నం, మే 30 : ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వృద్ధురాలు కనిపించకుండా పోయిన ఘటన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. టోలిచౌకి బాలాజీ నగర్‌లో నివసించే జయలక్ష్మి (78) గురువారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో శుక్రవారం కుటుంబ సభ్యులు టోలిచౌకి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, మే 30: కుటుంబ కలహాలతో తాగుడుకు బానిసైన వ్యక్తి వందే భారత్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ కె. రవికుమార్ వివరాల ప్రకారం.. కర్నూల్‌కు చెంది చాకలి చంద్ర (47) ఉప్పుగూడలో ఉంటున్నాడు. కొన్ని నెలలుగా కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది గురువారం అర్ధరాత్రి ఉప్పుగూడ-ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ ల మధ్య వందే భారత్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్.సి. రవికుమార్ తెలిపారు.

ఎలహంకరైల్లో దొంగతనం

కాచిగూడ, మే 30: ఎలహంక రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని శివాజీ నగర్‌కు చెందిన అనంత్ సంతోష్ రావు రణదేవ్ ప్రైవేట్ ఉద్యోగి. ఏప్రిల్ 21న కాచిగూడ నుంచి ఎలహంక రైల్లో వెళ్తుండగా ఖరీదైన ఫోన్‌ను దొంగిలించారు. మహారాష్ట్రలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భారతీయ సంస్కృతి సకల కళా పురస్కారాలు

అవార్డులు అందుకున్న కళాకారిణులతో వక్తలు

రవీంద్రభారతి,మే 30 : బీ 9 డాన్స్ స్టూడియో ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో భారతీయ సంస్కృతి సకల కళాపురస్కారాలు ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా హైదరాబాద్ సిటీ అడిషనల్ డీసీపీ రామ్ దాస్ తేజావత్, ఎ.గంగాధర్ తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి సీజన్-1 కూచిపూడి, భరతనాట్యం, జానపద,పాశ్చాత్య సంగీత కల్చరల్ కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు కూచిపూడి నృత్యకారిణులకు, నాట్యగురువులకు, డాన్స్ మాస్టర్లకు భారతీయ సంస్కృతి సకల కళాపురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి చాలా గొప్పదని, శాస్త్రీయ కళలైన కూచిపూడి, భరతనాట్యం, జానపద కళ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, భావితరాలకు మన ప్రాచీన కళలను అందించాల్సిన అవసరం నాట్యగురువులపై ఉందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు భన్ని జాక్సన్ ఎంతోమంది చిన్నారులు శాస్త్రీయ కళలపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారని వారు కొనియాడారు. చదువుతో పాటు శాస్త్రీయ కళలపై పిల్లలకు శిక్షణ ఇప్పించాలని అన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, జానపద కళలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాసరావు, అనంద్ జాక్స్, గణేశ్‌రెడ్డి, రాజ్‌కమల్, నకోటోడి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రవిశంకర్‌కు ఎన్టీఆర్ పురస్కారం

రవిశంకర్‌కు ఎన్టీఆర్ పురస్కారం అందజేస్తున్న వక్తలు

రవీంద్రభారతి,మే 30 : రసమయి నిర్వహించు విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, రాజనీతజ్ఞులు నటరత్న కీ.శే. నందమూరి తారక రామారావు 103వ జయంతి మహోత్సవాలు శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా తమిళనాడు పూర్వ గవర్నర్ రామ్మోహన్‌రావు, పూర్వ ఉపకులపతి కొలకలూరి ఇనాక్, పూర్వ కేంద్ర మంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి, రసమయి వ్యవస్థాపకుడు డా.ఎం.కే రాము తదితరులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి కంఠంనేని రవిశంకర్‌కు ఎన్టీఆర్ పురస్కారం బహూకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అలనాటి తెలుగు సినీ వెండితెరపై ఒక వెలుగు వెలిగిన గొప్ప నటుడు నందమూరి తారకరామారావు అని ఆయన నటించిన సినిమాలు పేరుప్రఖ్యాతులు తీసుకువచ్చాయన్నారు. సినిమా రంగానికే వన్నెతెచ్చిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని తెలుగునేల ఉన్నంత వరకు ఆయన నటించిన సినిమాలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.నరసింహప్ప, ఎంకేఆర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ

ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి ఎల్లమయ్య అసోసియేట్ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ తదితరులు

అబిడ్స్ మే 30: వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శారదానగర్ శిక్షణలో సెక్షన్లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు అధికారులు యూనియన్ నాయకులు సిబ్బంది వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. శారదానగర్ సెక్షన్ కార్యాలయం ఉద్యోగి ఎస్. పద్మరావు పదవీ విరమణ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు రాంబాబుయాదవ్, ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మయ్య తోపాటు అసోసియేట్ అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహాద్ జమీల్ అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ వెంకటేశ్‌యాదవ్, మొహాద్ ఖలీల్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య, శివ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్, శారదానగర్ సెక్షన్ లీడర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

జామ్‌బాగ్ డివిజన్లో ఫాగింగ్ చేస్తున్న రాకేశ్‌జైస్వాల్

అబిడ్స్ మే 30: దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేశ్‌జైస్వాల్ అధికారులను కోరారు. డివిజన్ పరిధిలోని ప్రాంతాలలో ఆయన మలేరియా సిబ్బందితో కలిసి ఫాగింగ్ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిబ్బంది క్రమంతప్పకుండా ఫాగింగ్ చేపట్టి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మెహిదీపట్నం, మే 30: బక్రీద్ సందర్భంగా వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని టోలిచౌకి ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం కార్యాలయంలో మసీద్ కమిటీ సభ్యులతో ఏసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ వారు ఇచ్చే కవర్లలోనే వ్యర్థాలను వేయాలన్నారు. పశువులను ఎక్కడపడితే అక్కడ వధించకుండా. పండుగ జరుపుకోవాలని అన్నారు. పలువురు యువకులు పశువుల అమ్మడానికి రీలు తయారుచేసి వైరల్ చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లంగర్ హౌస్ నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

మెహిదీపట్నం, మే 30 : కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ లోని నల్ల పోచమ్మ ఆలయం ద్వాదశ వార్షికోత్సవ పూజలు ఘనంగా ముగిశాయి. పూజలలో నియోజకవర్గ ఇన్‌చార్జి అమర్ సింగ్, సంగం రామాలయం మఠాధిపతి రాహుల్ దాస్ బాబా, మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, నాయకులు ఇంద్రసేనారెడ్డి, నాగేంద్ర ప్రకాశ్‌రెడ్డి, వినేసి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న అమర్‌సింగ్ తదితరులు

బోనాలను వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ కృషి చేయాలి

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను సన్మానిస్తున్న గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు

మెహిదీపట్నం, మే 30 : చారిత్రాత్మక గోల్కొండ కోట బోనాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ సభ్యులు శాయశక్తులా కృషి చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ చంటిబాబు, సభ్యులు ప్రదీప్,ఎ. సంతోష్ కుమార్ గౌడ్, నాగులపల్లి శ్రీకాంత్, అనితలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న తాసీల్దార్ సంధ్యారాణి

ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకోవాలి

కాచిగూడ, మే 30: ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకున్నప్పుడే ప్రజాస్వామ్యపై నమ్మకం ఏర్పడుతుందని కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ పౌర హక్కుల దినోత్సవం శుక్రవారం మోతీలాల్ నెహ్రూనగర్ బస్తీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాచిగూడ కార్పొరేటర్, హిమాయత్ నగర్ తాసీల్దార్ సంధ్యారాణి, సోషల్ వెల్ఫేర్ అధికారి శాంతి, జల మండలి ఏఈ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పౌరుడూ చట్టాలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మధు, సంజయ్, సాగర్, మురళి, భీమ్రాజ్, రవియాదవ్, సంతోష్, పాల్గొన్నారు.